క్లుప్తంగా

కలెక్టర్ ప్రత్యేక పూజలు



కలెక్టర్ దినేష్‌కుమార్ దంపతులకు స్వాగతం పలుకుతున్న చైర్మన్ అర్చకులు

సింగరాయకొండ: పాతసింగరాయకొండ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో కలెక్టర్ దినేష్‌కుమార్, సతీమణి విజయ్‌కృష్ణన్ దంపతులు శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ దంపతులకు ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శ్రీ లక్ష్మీనరసింహాచార్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం

● మాజీ కలెక్టర్ విజయ్‌కుమార్

సింగరాయకొండ: పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయటమే లక్ష్యమని, ఇందుకోసం పాదయాత్ర చేస్తున్నానని మాజీ కలెక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మాజీ కలెక్టర్ విజయ్‌కుమార్ నిర్వహిస్తున్న ఐక్యతా విజయపథం కార్యక్రమంలో భాగంగా పాకల అంబేద్కర్‌నగర్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. విజయకుమార్ మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలను సందర్శించి ప్రజలకు ప్రభుత్వ పథకాల వల్ల ఏ విధంగా లబ్ధి పొందాలో సలహాలు సూచనలు ఇస్తున్నానన్నారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తన కర్తవ్యమన్నారు. అంతకుముందు పాదయాత్ర మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డు సెంటర్‌కు చేరగానే వైఎస్సార్‌సీపీ నాయకులు యన్నాబత్తిన చిన్నా ఆధ్వర్యంలో విజయకుమార్‌కు ఘన స్వాగతం పలికారు. తరువాత పాదయాత్ర సోమరాజుపల్లి ఎస్సీ, ఎస్టీకాలనీల నుంచి ఊళ్లపాలెం ఎస్సీకాలనీకి చేరుకుని రాత్రికి పాకల అంబేద్కర్ నగర్ చేరుకుంది. విజయకుమార్ సతీమణి విజయశ్రీ, ఎంపీటీసీలు ఏపూరి శ్రీనివాసుల తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

హనుమంతునిపాడు: మండలంలో నేటి నుంచి 14వ తేదీ వరకు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. లింగంగుంట్ల సచివాలయ పరిధిలో లింగంగుంట్ల, రక్షణాపురం, గాయంవారిపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

భైరవకోన హుండీ ఆదాయం రూ.3.37 లక్షలు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోన శ్రీభైరవేశ్వర స్వామి, త్రిముఖదుర్గాదేవి ఆలయ హుండీ లెక్కింపు ఆలయ కార్యాలయం వద్ద నిర్వహించారు. చదలవాడ గ్రూప్‌టెంపుల్ కార్యనిర్వాహణాధికారి డి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో భైరవేశ్వరస్వామి ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, కమిటీ చైర్మన్ సిద్దు రమణారెడ్డి పర్యవేక్షించగా ఆలయానికి మూడు నెలలకు రూ.3,37,606 ఆదాయం వచ్చిందన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్‌చంద్ర అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం స్వచ్ఛతహి సేవా నిర్వహించారు. జడ్జీ కె.భరత్ చంద్ర మాట్లాడుతూ పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పామూరు విద్యార్థులు

పామూరు: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పామూరు కేజీబీవి విద్యార్థినులు ఎంపికైనట్లు కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం ఎస్‌ఓ కటకం సజన, పీడీ వై.సుజాత తెలిపారు. ఫుట్‌బాల్ అండర్ 14 విభాగంలో పాఠశాలలో 9వ తరగతికి చెందిన షేక్.ఖాసీంబీ, ఆర్.శ్రీలక్ష్మిలు, అండర్ 17 విభాగంలో 9వ తరగతికే చెందిన టి.శ్రీజలు సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు ఎంపికైనట్లు ఎస్‌ఓ తెలిపారు.

భద్రతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

కనిగిరి రూరల్: వాహనచోదకులు తగు భద్రత చర్యలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని కనిగిరి సీఐ శివరామ కృష్ణారెడ్డి అన్నారు. నో యాక్సిడెంట్ డే సందర్భంగా శనివారం పట్టణంలో అవగాహన ర్యాలీ, బైక్ చోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బైక్ చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వైఎస్సార్ విగ్రహం నుంచిఎమ్మెస్సార్ విగ్రహం వరకు హెల్మెట్‌లు ధరించి ర్యాలీ నిర్వహించారు.

మదరసా విద్యార్థులకు బియ్యం పంపిణీ

కనిగిరి రూరల్: స్థానిక 13వ వార్డు మంగళిమాన్యంలోని మదరసా విద్యార్థులకు విశ్రాంత హెచ్‌ఎం ఎస్‌కే మస్తాన్‌వలి తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా శనివారం బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు సయ్యద్‌నాయబ్ రసూల్, అంజుమన్ కమిటీ మాజీ కోశాధికారి ఎస్‌కే ఖాశింసానిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆరోగ్య రక్ష

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్యంలో జగనన్న ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని గుడిపాడు సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్య రక్షణ కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులంతా భాగస్వామ్యులుగా ఉంటారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 210 మంది వైద్య పరీక్షలు చేసి, 43 రకాల మందులను ఉచితంగా అందచేసినట్లు డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన తెలిపారు. వైద్యులు స్వప్న, తులసి, కోటేశ్వరరావు, శ్రావణిలు వైద్య సేవలందించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సర్పంచ్‌లు లోకిరెడ్డి అంకిరెడ్డి, నాగేంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహీం, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ మూలె మాలకొండారెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వెలిగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కు అనూహ్య స్పందన లభించిందని ఎంపీపీ రామన మహాలక్ష్మీ అన్నారు. మండలంలోని రామగోపాలపురం ఆర్‌బీకెలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. శిబిరంలో 168 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి అర్జున్, ఎంపీడీఓ సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, సర్పంచ్ బొబ్బా తిరుపతమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్లు సునీత, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బొబ్బా రమణారెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, యెలికా నారాయణ, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



పామూరు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సుబ్బయ్య, హుసేన్‌రెడ్డి

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన సాకారమవుతున్నదని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నుచ్చుపాద ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ రాఘవేంద్ర, భారతి, డాక్టర్ డి.హరిబాబు, డాక్టర్ ఎ.రవళి ప్రియాంక, డాక్టర్ రుబీనాబేగం, హెచ్‌ఈఓ బ్రహ్మానందం, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, గోళ్ల వెంకటేశ్వర్లు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ధనిక, పేదల తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యసేవలు అందించాలనేదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి అన్నారు. మండలంలోని కోవిలంపాడులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్‌ను పరిశీలించారు. డాక్టర్ సందిరెడ్డి మురళి, ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పీసీపల్లి: ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముద్దపాడు పంచాయతీలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. వైద్యాధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఓకేరెడ్డి, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ మూలె నారాయణరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. ఈ నెల 3వ తేదీ నిర్వహించనున్న జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరానికి శనివారం స్థలాన్ని పరిశీలించారు. అనంతరంసచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి శ్రావణ సంధ్యా సచివాలయ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

● వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యం కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు సచివాలయం - 2 జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జేసీ కె. శ్రీనివాసులు పరిశీలించి సూచనలు చేశారు. వైద్యులు చెల్లెమ్మతోటలోని ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు నివాసంలో వారి సతీమణి లక్ష్మీ, కుమారుడు గౌతమ్‌లకు పరీక్షలు చేశారు. అనంతరం హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరంలో 264 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. వరికూటి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా పాలన సాగుతోందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఏర్పాటు చేసిన చిన్నారుల పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంటావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ సురేంద్ర, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



టంగుటూరులో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభిస్తున్న వరికూటి అశోక్‌బాబు

జరుగుమల్లి: మండలంలో ఈ నెల 3 నుంచి 27వ తేదీ వరకు రెండు వైద్య బృందాలతో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. 3న చింతలపాలెం, 5న కె.బిట్రగుంట, 6న వావిలేటిపాడు, 9న చిర్రికూపాడు, 10న నర్సింగోలు, 12న పాలేటిపాడు, 13న తూమాడు, 16న నందనవనం, 17న చింతలపాలెం, 19న పైడిపాడు, 20న పచ్చవ, 26న వర్దినేనివారిపాలెం, 27న ఎడ్లూరుపాడు సచివాలయాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆయా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పొన్నలూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని శింగరబొట్లపాలెంలో గనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ కల్పన, పీహెచ్‌సీ డాక్టర్లు కల్పన, కృష్ణచైతన్య, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, చిర్రా ఆదిరెడ్డి, పల్లపోలు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: పేదవాని ఆరోగ్యానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా చేయటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యోద్దేశమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని పాకల సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. మెడికల్ క్యాంపులో 515 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ బి.మాధవీలత, కొండపి డివిజన్ సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ సరస్వతి, కిడ్నీ స్పెషలిస్టు డాక్టర్ కిరణ్, ఎముకలు, నరాల స్పెషలిస్టు డాక్టర్ సాగర్, కంటి వైద్యురాలు డాక్టర్ ఎం రూప, డాక్టర్ కె. దీరేందర్‌కుమార్, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ఉజ్వల, ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని చిలంకూరులో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ మేళం బ్రహ్మయ్య, ఉపసర్పంచ్ ఈర్ల బ్రహ్మయ్య, టి.రమేష్, నర్సింహారావు, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

పామూరు: జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ కె.శీనారెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 15వ ప్రజావేదిక కార్యక్రమం స్థానిక ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 ఏప్రిల్‌నుంచి 2023 మార్చి వరకు జరిగిన 600 పనులకు సంబంధించి రూ.9.59 కోట్ల వివరాలను చదివి వినిపించారు. కొన్ని పంచాయతీల్లో చేసిన పనుల్లో కొలతల్లో వ్యత్యాసాలు, మస్టర్లలో తేడాలు, రికార్డుల్లో నమోదుల్లో తప్పులు సామాజిక తనిఖీలో గుర్తించినట్లు తెలిపారు. మస్టర్లలో తేడాలను, కొలతల్లో తేడాలపై డీవీఓను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించామన్నారు. మస్టర్లలో తేడాలు రుజువైతే ఎఫ్ఏలు, కొలతల్లో వ్యత్యాసాలపై టీఏలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలకు ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో డీవీఓ ఝూన్సీరాణి, ఏపీడీ రాజారావు, అంబుడ్స్‌మెన్ శ్రీకాంత్, ఏపీఓ బి.మాల్యాద్రి, ఎస్ఆర్‌పీ రవి, జెడ్పీటీసీ సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీడీఓ యు.శ్రీనివాసులు టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ శీనారెడ్డి

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

సింగరాయకొండ: మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం సాయంత్రం డ్వాక్రా మహిళలతో సమావేశమయ్యారు. తాను ఓట్ల కోసం రాలేదని, మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించటానికి వచ్చానని పేర్కొన్నారు. కొంత మంది మహిళలు మాకు సెంటు స్థలం లేదని ఇళ్ల పట్టాలు రాలేదని చెప్పటంతో వారి పేర్లు నమోదు చేసుకున్నారు. నెల రోజుల్లోగా మీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెలుగు ఏరియా కో ర్డినేటర్ బి.సునిత డ్వాక్రా మహిళలకు ఏ పథకాలు అందుబాటులో ఉన్నాయో వివరించారు. తరువాత గాంధీనగర్ ఎస్టీ కాలనీవాసులతో వరికూటి సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ షేక్ షకీల, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, షేక్ సలీంబాషా, షేక్ పటేల్, రాజు వెంకటేశ్వరరెడ్డి, షేక్ అబీద్ ఆలీ, ఏపీఎం డి.జయరాజ్, సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వరికూటి

సంక్షేమ లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

కనిగిరి రూరల్: నాలుగేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం చేసిన మేలును మరింతగా ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో పార్టీ నాయకులు, శ్రేణులు బస చేయాలన్నారు. పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొని సచివాలయం వద్ద జండాలు ఎగుర వేయాలని తెలిపారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి అన్ని మండలాల్లో ఎంపీపీల అధ్యక్షతన పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నవంబర్ 11వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుందని వివరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్య, హుస్సేన్‌రెడ్డి, డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, సీహెచ్ సాల్మన్, జెడ్పీటీసీ మేకల శ్రీను, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన వద్ద పీఎంఎంఎస్‌వై కింద రూ 4,62 లక్షల విలువ చేసే త్రి చక్ర వాహనం సబ్సిడీపై బొమ్మిరెడ్డిపల్లికి చెందిన జయంపు కొండయ్యకు అందచేశారు.

గర్భిణులు, బాలింతలకు అండగా ప్రభుత్వం

పొన్నలూరు: గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని పాతశింగరబొట్లపాలెం గ్రామంలో గర్భిణులు, బాలింతలకు శనివారం పౌష్టికాహార వస్తువులు అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార వస్తువులను నెలకొకసారి ఇంటి వద్దకే అందిస్తుందన్నారు. ఎంపీడీఓ కల్పన, పార్టీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.15,00,329

జరుగుమల్లి: మండలంలోని కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో హుండీ లెక్కింపును దేవదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జి.ఏ.సత్యన్నారయణ సమక్షంలో శనివారం లెక్కించారు. మొత్తం రెండు నెలల 27 రోజులకు లెక్కించగా రూ.15,00,329 ఆదాయం వచ్చినట్లు ఈఓ రావెళ్ల శివశంకర్ తెలిపారు. చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ధర్మకర్తలి మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

వాటర్ ఫ్రిజ్ అందజేత

కనిగిరి రూరల్: మండలంలోని ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు పూర్వ విద్యార్థులు వాటర్ ఫ్రిజ్‌ను బహుకరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కే ముంతాజ్ బేగం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సేవా నిరతిని కొనియాడారు. విశ్రాంత ఎంఈఓ నాగిరెడ్డి, ఎస్‌కే నాయబ్ రసూల్, మందాడి వెంకటేశ్వర్లు, రఫీ, రవీంద్రారెడ్డి, బత్తుల రవి పాల్గొన్నారు.

పందువలో ఉచిత పశు వైద్య శిబిరం

వెలిగండ్ల: మండలంలోని పందువలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో సార్డ్స్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం శనివారం నిర్వహించారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి ఆర్ హనుమాన్‌సాహెబ్ 40 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ మహేష్, సార్డ్స్ ఎన్‌జీఓ ప్రతినిధి వి చినబాబు, పశువైద్య సిబ్బంది మాల్యాద్రి, ప్రతాప్, నరేష్, రైతులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

పామూరు: గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నుచ్చుపాదలో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు సందర్భంగా సూపర్‌వైజర్ పద్మజ అధ్యక్షతన సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గోళ్ల వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, పోతల రమేష్, విజయభాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, బ్రహ్మానందం అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలి

మర్రిపూడి: ప్రమాణికులు హెల్మెట్‌లు ధరించి ప్రమాదాలను నివారించాలని ఎస్సై శివబసవరాజు తెలిపారు. మండలంలోని గుండ్లసముద్రం బస్టాండ్ సెంటర్‌లో పలు వాహనాదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్‌లు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. అనంతరం సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు చలానా విధించారు.